క్లుప్తంగా

టెన్నిస్ క్రీడాకారుడికి అభినందన



అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

రామగుండం: పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఐదో తరగతి విద్యనభ్యసిస్తున్న ఖాజానవాజ్ హైదరాబాద్‌లోని టెన్నిస్ అకాడమీ క్రీడాకారులతో అండర్–10 విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. అకాడమీ ప్రతినిధులు ప్రశంసపత్రం, జ్ఞాపికతో నవాజ్‌ను సత్కరించారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఖాజానవాజ్‌ను అభినందించారు. హైస్కూల్ హెచ్ఎం నోయల్ జోసెఫ్, కాంగ్రెస్ మైనార్టీ ప్రతినిధి ఎండీ.గౌస్‌పాషా ఉన్నారు.

పెద్దపల్లి మున్సిపల్ సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 27 ఎజెండా అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడంపై చైర్‌పర్సన్ కౌన్సిల్ సభ్యులకు, కోఆప్షన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో కమిషనర్ ఆకుల వెంకటేశ్, వైస్ చైర్‌పర్సన్ నాజ్మిన్ సుల్తానా మోబిన్, మున్సిపల్ మేనేజరు శివప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పుట్నూర్ గ్రామాభివృద్ధికి పాలకవర్గం కృషి



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న సర్పంచ్ శారద

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామాభివృద్ధికి రాజకీయాలకతీతంగా అభివృద్ధికి పాలకవర్గంలో ఉన్న అందరం కృషి చేశామని సర్పంచ్ రావుల శారద అన్నారు. బుధవారం పాలకవర్గం పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా పాలకవర్గానికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని సన్మానించారు.

పదవి లేకున్నా ప్రజాసేవలో ఉంటా



సన్మానిస్తున్న ఎంపీటీసీ పులి అనూష

సుల్తానాబాద్‌రూరల్: సర్పంచ్‌గా పదవి ముగిసినా.. ప్రజాసేవలో నిరంతరం ఉంటానని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు, సర్పంచ్ వీరగోని సుజాత అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ పాలవర్గం పదవీ కాలం ముగియడంతో బుధవారం ఎంపీటీసీ పులి అనూష, గ్రామస్థాయి అధికారుల ఆధ్వర్యంలో పాలవర్గాన్ని సన్మానించారు. కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ దీకొండ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ ఆంజనేయులు, రజనీ, జానీ పాల్గొన్నారు.

అభివృద్ధిలో అబ్బిడిపల్లె భేష్



సన్మానిస్తున్న ఎంపీపీ కునారపు రేణుకదేవి

ఓదెల: అభివృద్ధిలో అబ్బిడిపల్లె భేష్ అని ఎంపీపీ కునారపు రేణుకదేవి కొనియాడారు. అబ్బిడిపల్లె జీపీ సర్పంచ్, పాలకవర్గసభ్యులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఎంపీపీ, అధికారుల సమక్షంలో బుధవారం సర్పంచ్ కోమలత శ్రీనివాస్, వార్డుసభ్యులను సన్మానించారు. ఎంపీడీవో జి.సత్తయ్య, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, కార్యదర్శి యాసీన్ పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ పర్యటనపై సమీక్ష

గోదావరిఖని: మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ పర్యటన త్వరలో ఉన్న నేపథ్యంలో ఆర్జీ–1, 2 ఏరియాల జీఎంలు వేరువేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ అన్ని గనులపై మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీలు పర్యటిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 5 నుంచి 11 వరకు అన్ని గనులపై మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీలు పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. రెండు ఏరియాల్లో వేర్వేరుగా జరిగి సమీక్ష సమావేశంలో ఆర్జీ–1, 2 జీఎం చింతల శ్రీనివాస్, ఎల్వీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం సూర్యనారాయణ



సమావేశం నిర్వహిస్తున్న జీఎం కె.వెంకటేశ్వర్లు

సమావేశాలపై సమీక్ష

రామగిరి: ఫిబ్రవరి 5వ తేదీ నుంచి వివిధ గనుల్లో, విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం, నాణ్యత ప్రమాణాలు పాటించడం, సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాల్సిన అంశాలపై సమీక్ష సమావేశాల్లో చర్చించారు. వివిధ గనుల్లో, విభాగాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ ఏరియా యూనియన్ ప్రతినిధులు, ఉత్తమ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏరియా ఇంజనీర్ పి.సీతారామం, ఎస్వోటూ జీఎం డీ.బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వర్‌రావు, సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ పాల్గొన్నారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం

సుల్తానాబాద్: ఒక సీసీ కెమెరా వెయ్యి మందితో సమానమని సుల్తానాబాద్ సీఐ కె.జగదీష్ అన్నారు. బుధవారం పట్టణంలోని శివాలయం వీధిలో వ్యాపారులు, కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో, ముఖ్య కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో నేరాలను అదుపు చేయడం సులువు అవుతుందన్నారు. ఎస్సై విజేందర్, కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి, శివాలయం కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, నాయకులు కుమార్ కిషోర్, సర్వేశ్, పెద్దన్న, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీఐ జగదీశ్

ప్లాంట్ విస్తరణ పనులకు భూమిపూజ

గోదావరిఖని: రెట్టింపు పేలుడు పదార్థాల తయారీ కోసం ఎంఎస్ఎస్ ప్లాంటును విస్తరిస్తున్నట్లు ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం రూ.1.80కోట్లతో చేపట్టిన విస్తరణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా చేపట్టిన బీఎండీ ట్రక్ షెడ్, సైకిల్ షెడ్, క్వాలిటీ ల్యాబ్, ఎస్ఎంఓ షెడ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరూ భద్రతతో సాధించుకోవాలన్నారు. ప్రాజెక్టు అధికారి ఎస్.రమేశ్, సివిల్ డీజీఎం పద్మరాజు, మేనేజర్ శరవనన్, సివిల్ డీవై ఎస్ఈ ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న జీఎం సుధాకర్‌రావు

అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి

ఎలిగేడు: పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుంచి సుల్తాన్‌పూర్ రోడ్డు వరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలు, జీపీ నిధులు రూ.5లక్షలతో అండర్ డ్రైనేజీ, సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సర్పంచ్, నాయకులు కోరిన విధంగా ఎలిగేడు జెడ్పీహెచ్ఎస్ నుంచి జమ్మికుయ్యి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి, ప్రభుత్వ పాఠశాలలో టాయ్‌లెట్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. సర్పంచ్ సింధూజ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకవెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, దుగ్యాల శ్వేత, ఎల్లవ్వ, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మాజీ సర్పంచ్‌లు బాలుసాని పర్శరాములుగౌడ్, తిరుపతిగౌడ్, కొండయ్య, పుల్లారావు, రమేశ్, కుమార్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని నారాయణరావుపల్లిలో బుధవారం డీఎంఎఫ్‌టీ నిధులు రూ.15.28లక్షలతో చేపట్టిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభంతో పాటు ఎంజీఎన్ఆర్ఈజీఎస్, జీపీ నిధులు రూ.25లక్షలతో అండర్ డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ అంజయ్యగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సింగిల్‌విండో డైరెక్టర్లు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు, బీఆర్ఎస్‌కు చెందిన గుజ్జ గోపాల్‌రావు, ఏలువాక కొమురయ్య, నాయిని పార్వతితో పాటు నాయకులు శ్రీనివాస్, నరేశ్ బుధవారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అల్లాడి యాదగిరావు, మద్దెల లక్ష్మీరాజయ్య, సర్పంచ్ పులిపాక నగేష్, నాయకులు పూదరి సర్వేశ్‌గౌడ్, రామగిరి మహేందర్, మద్దెల రాజయ్య, పర్శ శ్రీనివాస్ ఉన్నారు.

మంత్రిని కలిసిన ముస్త్యాల సర్పంచ్

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ లావణ్య బుధవారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామంలోని సమస్యలను వివరించి అభివృద్ధికి సహకరించాలని, నిరుద్యోగుల కోసం సింగరేణి ఓబి కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన జీఎంలకు సన్మానం



సాంబయ్యను సన్మానిస్తున్న జీఎం శ్రీనివాస్



సలీంను సన్మానిస్తున్న జీఎం సూర్యనారాయణ

గోదావరిఖని: ఉద్యోగ విరమణ పొందిన రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్యను ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన సాంబయ్యను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అలాగే క్వాలిటీ ఏజీఎం ప్రసాద్‌రావు, జనరల్ మజ్దూర్ మల్లేశ్వరిని సన్మానించారు. క్వాలిటీ జీఎం కేవీరావు, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎస్వోటూ జీఎంకు సన్మానం

సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 ఎస్వోటూ జీఎంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సలీంను బుధవారం సన్మానించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ సన్మానించి జ్ఞాపిక బహూకరించారు.

కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్ల కేటాయింపు

గోదావరిఖని: కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్ల కేటాయింపు చేశారు. బుధవారం ఆర్జీ–2 ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో 74 మందికి క్వార్టర్లను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. కౌన్సెలింగ్‌లో 422 క్వార్టర్లకు గాను 250మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 91 మంది కౌన్సెలింగ్‌కు హాజరైనట్లు తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు జీగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



కౌన్సెలింగ్‌కు హాజరైన కార్మికులు

కొలనూర్ సమ్మక్క జాతర చైర్మన్‌గా శ్యాంరెడ్డి



ఓదెల: మండలంలోని కొలనూర్ సమ్మక్క జాతర చైర్మన్‌గా కాంగ్రెస్‌కు చెందిన దేవిడి శ్యాంరెడ్డిని ఎమ్మెల్యే విజయరమణారావు ఏకగ్రీవంగా ఎంపిక చేశారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్ బుధవారం తెలిపారు. వైస్‌చైర్మన్‌గా కొల్లూరి రాంచంద్రం, సభ్యులుగా కొలిపాక వెంకటి, బైరి సంతోష్, మద్దెల సాయిశ్రుతి, దొడ్డె నరేశ్, సామ రాజేందర్, తుమ్మల సదయ్య ఎన్నికయ్యారు. జాతర కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించిన ఎమ్మెల్యేకు మాజీ సర్పంచ్ బొంగోని రాజయ్యగౌడ్, కుంచం మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు సామ మోహన్‌కుమార్, పాకాల కరుణాకర్‌రెడ్డి, దొడ్డె స్వామి, జంగం కొమురయ్య యాదవ్, పోతర్ల మైసయ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతర చైర్మన్, పాలకవర్గసభ్యులను మాజీ ఎంపీటీసీ దొడ్డె శంకర్ ఆధ్వర్యంలో సన్మానించారు.

గణిత ఫోరం రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థి రేష్మ గణిత ఫోరం రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు బుధవారం నిజామాబాద్‌లో ఫలితాల ప్రకటన అనంతరం అక్కడి ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జెడ్పీచైర్మన్ విఠల్‌రావు, టీఎంఎఫ్ అధ్యక్షుడు నరేంద్రస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తాడ్వాయి శ్రీనివాస్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం స్వీకరించారు. విద్యార్థిని జిల్లా విద్యాధికారి మాధవి, రామగుండం హైస్కూల్ హెచ్ఎం.అజ్మీర శారద, గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు పిట్టల హరిప్రసాద్, అనిల్‌కుమార్ అభినందించారు.



ప్రశంసపత్రం అందుకుంటున్న విద్యార్థి

ఏపీఏ గని కార్మికుడు అశోక్‌కు కార్మికరత్న అవార్డు

రామగిరి: ఆర్జీ–3 డివిజన్ పరిధిలోని ఏపీఏ గనికి చెందిన కార్మికుడు అశోక్ బహుజన సాహిత్య అకాడమీ వారి కార్మికరత్న అవార్డుకు ఎంపికైనట్లు జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. నియామక ఉత్తర్వులను బుధవారం హైదరాబాద్‌లో అశోక్‌కు అందజేశారు.

సమ్మె విజయవంతం చేద్దాం

మంథని: తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ కోరారు. బుధవారం మున్సిపల్ కార్మికులు స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందించారు. యూనియన్ నాయకులు రాజయ్య, చందు, గట్టయ్య, రాజయ్య ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనండి

సుల్తానాబాద్: మున్సిపల్ కార్మికులు ఈ నెల 16న జరిగే భారత్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు కోరారు. బుధవారం పట్టణంలోని కరపత్రాన్ని ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాక మహేశ్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కలకోట లక్ష్మణ్, నాయకులు మహంకాళి మల్లేశ్, ఆరెపల్లి సురేశ్, రమేశ్, జితేందర్, రామ్మూర్తి, నరసింగం, లక్ష్మి, గంగమ్మ, మధు, ఎల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కలెక్టర్‌కు సమ్మె నోటీస్

సుల్తానాబాద్‌రూరల్: ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మె నోటీస్‌ను బుధవారం జిల్లా కలెక్టర్‌కు సంఘటిత, అసంఘటి కార్మిక ఉద్యోగులు ఇచ్చారు. కార్మిక సంఘాల నాయకులు సునీల్, శ్రీనివాస్, ముత్యంరావు, దామోదర్, విశ్వనాథ్, సత్యనారాయణరెడ్డి, నరేశ్, రాయమల్లు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు.

విద్యార్థులు ఆహార నియమాలు పాటించాలి

మంథని: విద్యార్థులు ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు.

దుస్తులు పంపిణీ

ముత్తారం: మండలంలోని లక్కారం జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లోని 120మంది విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసిన అశోక్‌ను బుధవారం మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సర్పంచ్ అత్తె లలిత, హెచ్ఎంలు సన్మానించారు.

సరస్వతి విగ్రహ ప్రతిష్ట

రామగిరి: మండలంలోని నాగెపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సర్పంచ్ కొండవేన ఓదెలు ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి విగ్రహం ఏర్పాటు చేశారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ఎంపీడీవో వేణుగోపాలరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.

ఓసీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

రామగుండం: రామగుండం బీ–థర్మల్ విద్యుత్ ఓసీ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను బుధవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.విజేందర్ ఆవిష్కరించారు.

విద్యార్థి సంఘాల ధర్నా

ఫెర్టిలైజర్‌సిటీ: ఎఫ్‌సీఐలోని ఓ ప్రైవేటు పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం ధర్నా చేశారు. ప్రిన్సిపాల్ కొట్టడంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారని ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేకుంట్ల ప్రీతం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గ, బీఆర్ఎస్‌వీ నాయకులు ఇరుగురాల శ్రావణ్ పాల్గొన్నారు. ఎస్సై జీవన్ బందోబస్తు చేపట్టారు. కాగా దాడి ఘటనపై చైల్డ్ వెల్ఫేర్ కౌన్సిలర్ పాఠశాలలో విచారణ చేపట్టారు.

రాజయ్య నేత్రాలు సజీవం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని బాపూజీనగర్‌కు చెందిన కోటగిరి రాజయ్య(59) బుధవారం గుండెపోటుతో మృతి చెందగా రాజయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేయడానికి అంగీకరించారు. దీంతో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులకు సమాచారం అందించడంతో వారు హైదరాబాద్‌లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ నరేందర్ వచ్చి రాజయ్య నేత్రాల్లోని కార్నియాలు సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు.

సమ్మె నోటీస్ ఇచ్చిన జేఏసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఆర్జీ–2 ఏరియా ఎస్వోటూ జీఎం సలీంకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సమ్మె నోటీస్ అందజేశారు.

నీటిశుద్ధి యంత్రం, సైకిళ్లు అందజేత

పెద్దపల్లిరూరల్: మండలంలోని నిట్టూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు డబ్ల్యూడీడబ్ల్యూఎస్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ వాటర్ ప్లాంట్ అందజేసింది. పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు 500 లీటర్ల సామర్థ్యం కలిగిన నీటిశుద్ధి యంత్రంతో విద్యార్థులకు 23 సైకిళ్లను శ్రీమతి జమున ప్రవీణ్ అందజేశారు.

కోదండరాంపై వ్యతిరేక చర్యలు సరికాదు

మంథని: గవర్నర్ కోటా కింద ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్సీగా నియమించడాన్ని కొందరు అడ్డుకోవడం సరికాదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అన్నారు. బుధవారం మంథనిలో వారు మాట్లాడారు.

ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు

జూలపల్లి: మండలంలోని తేలుకుంట గీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ప్లాట్‌ఫాం నిర్మాణానికి రూ.4లక్షల నిధులు మంజూరయ్యాయి. ప్రొసీడింగ్స్‌ను బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ సభ్యులకు అందజేశారు.

చెత్త రీసైక్లింగ్‌పై అవగాహన

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 10వ డివిజన్ రామ్‌నగర్‌లోని స్వశక్తి భవనంలో చెత్తను రీసైక్లింగ్ చేయడంపై ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రియదర్శిని అవగాహన కల్పించారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం



సర్పంచులకు సన్మానం

జూలపల్లి: గ్రామాల్లో వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్ల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర మరువలేనిదని మండల ప్రత్యేకాధికారి, జిల్లా వెనబడిన తరగతుల అధికారి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులను సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. తహసీల్దారు బషీరుద్దీన్, సర్పంచులు నర్సింహయాదవ్, సంతోష్‌రావు, ఈర్ల మల్లేశం, తిరుపతి, ఎల్లయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్, మల్లేశం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

5న మండల సర్వసభ్య సమావేశం

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 5న సోమవారం ఉదయం 11గంటలకు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ



అభినందిస్తున్న ఎస్సై సత్యనారాయణ

ధర్మారం: మండల కేంద్రంలోని స్మార్ట్‌కిడ్స్ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ మహేందర్ తెలిపారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో జరిగిన 9వ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న శివమణి, చైతన్య, హర్షత్ వర్మ, ఎండి బేగం ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారు. వర్షకారెడ్డి, ఎండీ బేగం సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎస్సై సత్యనారాయణ, కరస్పాండెంట్ రమాదేవి, ప్రిన్సిపాల్ మహేందర్ అభినందించారు.

ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్స్ డే

కమాన్‌పూర్: మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రాసకొండ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

తాహెర్‌కొండాపూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



పరిశీలిస్తున్న జిల్లా ఎంపీవోలు

రామగుండం: స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణలో అన్ని గ్రామాల కంటే తాహెర్‌కొండాపూర్ ముందంజలో ఉందని, ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దాలని అధికారులు సూచించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం, ఆరోగ్యం తదితర అంశాలపై యూనిసెఫ్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా మంగళవారం తాహెర్ కొండాపూర్‌ను సందర్శించారు. ఇందులో అంతర్గాం ఎంపీవో మోతె సమ్మిరెడ్డి, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగం, డ్రైనేజీల నిర్వహణ, తడి–పొడి చెత్తతో కంపోస్టు ఎరువుల తయారీ విధానం, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఫణీంద్రకుమార్, రాఘవులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



రామారావును సన్మానిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–1 బేస్ వర్క్‌షాప్‌లో ఫిట్టరుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కార్మికుడు రామారావును బుధవారం హెచ్ఎంఎస్ ఆర్జీ–3 నాయకులు ఘనంగా సన్మానించారు. హెచ్ఎంఎస్ ఆర్జీ–3 సీనియర్ నాయకుడు మీర్జా హబీబ్ బేగ్, ఉపాధ్యక్షుడు కొమ్ము మధునయ్య, కార్యదర్శి క్యాజి ముహమ్మద్ ఇస్మాయిల్, షకీల్, మురళి, సిరాజుద్దీన్, గోపాల్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సత్యనారాయణ, సాయికృష్ణ, సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.